కర్నూలు | నంద్యాల
వార్త
16 మే , 2024 గురువారం పేజీలు 4

## స్ట్రాంగ్ రూమ్ కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలన : కలెక్టరు



**నంద్యాల, మే 15,ప్రభాతవార్తప్రతినిధి**
సార్వత్రికల ఎన్నికల సంబందించిన ఈవియంలు భ ద్ర పరచిన స్ట్రాంగ్ రూంకమాండు కంట్రోల్ రూంలను బుదవారము జిల్లా ఎన్నికల అదికారి కలెక్టరు అయిన డాక్టరు కె.శ్రీనివాసులు పరిశీలించారు. నంద్యాల జిల్లాకు సంబందించిన 6నియోజక వర్గాలకు సంబందించిన ఈవియం బాక్సులను పాణ్యం మండల నెరవాడ వద్ద ఉన్న అర్జియం ,శాంతిరాం ఇంజనీరింగు ఫార్మసీ కాలేజిల్లో ఏర్పాటు చేసిన స్టాంగ రూముల్లో భద్రపరచిన ఈవియంల పర్యవేక్షణ నిమిత్తము ఏంర్పట్లు చేసిన కమాండు కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరము కలెక్టరు శ్రీనివాసులు సాంకేతిక నిపుణులకు పలు అదేశాలు జారీ చేశారు.అత్యంత మూడంచెల భద్రత నడుమ వున్న స్ట్రాంగ్‌రూమ్ ల పర్యవేక్షణ నిమిత్తము కమాండు కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన సిసి కెమెరా పుటేజ్‌ను నిరంతరము పర్యవేక్షించాలని కలెక్టరు అదేశించారు. సిసిటీవిలద్వారా ఏర్పాటు చేసిన ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థను అభ్యరస్థులు,రాజకీయల పార్టిల ప్రతినిదులు చూసుకొనేలా పార్టిషన్ చేయాలని అర్అండ్‌బి ఎస్ఈని కలెక్టరు అదేశించారు.విద్యత: అంతరాయం లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవడముతో పాటు అవసరమైన ఇన్వెర్టర్‌లను ఏర్పాటు చేసుకోవాలని ఎపి ఎస్పిడిసియల్ అదికారులను కలెక్టరు అదేశించారు. కాలేజిలో వున్న లేన్రబరీ హాలుల్లో మీబియా రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అర్అండ్‌బి ఎస్ఈని ఈదేశించారు. జాయింట్ కలెక్టరు టిరాముల్‌కుమారరెడ్డి జిల్లా రెవెన్యు అదికారి ఎ.పద్మజ, అర్అండ్‌బి ఎస్ఈ శ్రీదరరెడ్డి నంద్యాల తహశీలుదారు చంద్రశేఖర తదితరులు ఈయన వెంట ఉన్నారు.

## అళ్లగడ్డలో భగ్గుమన్న.. పాతకక్షలు..!

: మాజీ మంత్రి భూమాఅఖిలప్రియ బాడీగార్డుపై.. దాడి
: అర్ధరాత్రి కారుతో గుద్ది దాడి
: ఎవి,భూమా కిశోరురెడ్డి అనుచరులే అంటున్న బాదితుడు

**అళ్లగడ్డ అంటనే బాంబులకు.. వేటకోడవల్లకు ప్రసిద్ధి.. ఎన్నికల వేళ అక్కడ ఏమి జరుగుతుందో అని అందరు ఊహించారు కాని.. ఎన్నికలో చిన్న చిన్న సంఘటనలు మినహా ఏమి జరుగ లేదు కాని.. ఎన్నికల అనంతరం రెండవ రోజునే పాతకక్షలు భగ్గుమన్నాయి. ఈ పాత కక్షలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ బాడీగార్డు నిఖిల్‌పై భూమా అఖిలప్రియ ఇంటి ముందరనే దాడి జరిగింది. వివరాలోకి వెళ్లితే..**





**నంద్యాల, మే 15,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల జిల్లా అళ్లగడ్డ నియోజక వర్గం పాత కక్షలకు, బాంబులకు పెట్టింది. అయితే ఇటీవల బాంబులు సంస్కతికి స్వప్తి చెప్పి ఏకంగా కారాయి,హత్యలు కారులతో డీ కొట్టి ప్రమాదము రూపములో హత్యలు చేయడముయ పరిపాటి అయింది. అలాంటిదే మంగళవారము అర్ధరాత్రి అళ్లగడ్డ పట్టణంలో నడిబొడ్డున మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఇంటి ముంగిటనే చోటు చేసుకుంది. ఇటీవల కొంత కాలంలో అంటే భూమా నాగిరెడ్డి, భూమా శోబానాగిరెడ్డి మరణాంతము వారికి మిత్రుడైన ఎవి సుబ్బారెడ్డికి భూమా అఖిలప్రియకు పచ్చగడ్డివేస్తే భగ్గునే స్థాయిలో వార్ కొనసాగుతుంది. తన తండ్రి భూమానాగిరెడ్డి అస్తులన్న దాదాపు చాలా వరకు ఎవి సుబ్బారెడ్డి పేరున ఉన్నాయని వాటిని అప్పగించాలని...

2లో

# రైతులను ఊరించి.. ఉసూరుమనిపించి..!

- పంటనష్ట పరిహారం మంజూరు చేయని ప్రభుత్వం
- రెండు నెలలు కావస్తున్నా నిధులు జమకాని వైనం
- ఆతృతగా ఎదురు చూస్తున్న రైతులు
- ఎన్నికల స్టంట్‌కోసమే ప్రభుత్వం హడావిడి చేసిందా
- పక్కదారి పట్టిన రైతుల నిధులు
- ఇప్పటికైనా రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందా
- నష్టపరిహారం నిధులు మరిచిపోవాల్సిందేనా



**రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఊరించి ఉసూరుమనిపించింది.గత ఖరీఫ్ సీజన్‌లో మంత్రాలయం నియోజక వర్గంలోని రైతులు తమ పొలాల్లో పంటలు సాగుచేసి ఆరుగాలం కష్టపడి పంటలు పండించారు. అయితే సకాలంలో వర్షాలు రాకపోవడంతో పంటలు అసలు పండలేదు.తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయారు. రూ.లక్షలు పెట్టుబడిపెట్టి అప్పులపాలయ్యారు.నేటికీ రైతులు చేసిన అప్పులకు అసలు కాక వడ్డీ డబ్బులు చెల్లించడానికే వివిధ ప్రాంతాలకు వలసవెళ్ళి పిల్లాపాపలతో పనిచేస్తున్నారు.అయితే రైతులు సాగుచేసిన పంటలు పండకపోవడంతో ప్రభుత్వం రైతులకు పంటనష్ట పరిహారం మంజూరు చేయాలని నిర్దేశించింది. రైతులకు నష్టపరిహారం మంజూరు చేయడానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి గత రెండునెలల క్రితం బటన్ నొక్కారు.అయితే నేటివరకు నష్టపరిహారం నిధులు రైతుల ఖాతాల్లో జమకాలేదు.రైతులు మాత్రం నష్టపరి హారం నిధులు తమ ఖాతాల్లో నేడు పడతాయి,రేపు పడతాయి అంటూ వేయికళ్ళతో ఎదురు చూస్తున్నారు.**

**మంత్రాలయం,మే 15,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం తదితర నాలుగు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది.ఇందులో రైతులు సాగుచేసిన పత్తి,మిరప,వరి,ఉల్లి,ఆముదం తదితర పంటలకు నష్ట పరిహారం మంజూరు చేయడానికి పూనుకుంది.ఈ పంటల్లో అత్యధికంగా పత్తి,మిరప పంటలకు హెక్టారుకు అనగా రెండున్నర ఎకరాలకు గాను రూ.17,000 మంజూరు చేయాలని ప్రకటించింది. రైతులకు నష్టపరిహారం మంజూరు చేయడానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి గత రెండునెలల క్రితం బటన్ నొక్కారు. అయితే నేటివరకు నష్టపరిహారం నిధులు రైతుల ఖాతాల్లో జమకాలేదు.రైతులు మాత్రం నష్టపరిహారం నిధులు తమ ఖాతాల్లో నేడు పడతాయి,రేపు పడతాయి అంటూ వేయికళ్ళతో ఎదురు చూస్తు న్నారు. వివరాల మేరకుమంత్రాలయం మండలంలో

• వివరాలు 2లో

## అభ్యర్థుల గెలుపు ఓటమిలపై..
## కోట్లలో బెట్టింగ్‌లు..!

: వైసిపి, టిడిపి అభ్యర్థుల గెలుపులపై ఉత్సహం ..
: ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు రహస్యంగా బెట్టింగ్‌ల పర్వం
: బెట్టింగ్ రాజాలకు వరించనున్న కోట్లాది రూపాయాలు



**శ్రీశైలం నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు ముగిసి రెండు రోజులు కావచ్చిన్నప్పటికి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా బుడ్డా రాజశేఖరరెడ్డి, వైసిపి అభ్యర్థిగా శిల్పా చక్రపాణిరెడ్డి ఎన్నికల బరిలో నిలవడం అందరికి తెలిసిన విషయమే. ఎన్నికలు ముగిశాక అభ్యర్థుల గెలుపు ఓటమిలపై శ్రీశైలం నియోజకవర్గంలో ప్రముఖ వ్యాపార వ్తేతలు ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కోట్లలో బెట్టింగ్‌లు కొనసాగిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారిందని చెప్పవచ్చు. జూన్ 4వతేదిన అభ్యర్థుల భవిత్యం తెలనున్న నేపధ్యంలో శ్రీశైలం నియోజకవర్గంలో వైసిపి, టిడిపి అధికారంలోకి వస్తుందని పలువురు బెట్టింగ్‌లు కాసేందుకు సిద్దమైయ్యారు.**

**ఆత్మకూరు మే15,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలోని బండిఆత్మకూరు, మహనంది, వెలుగోడు, శ్రీశైలం, సున్నిపెంట ఆత్మకూరు పట్టణంలో అధికంగా బెట్టింగ్‌లు కొనసాగిస్తున్నట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాలలో ఏకంగా 3 ఎకరాల నుంచి 4 ఎకరాల వరకు వైసిపి, టిడిపి పార్టీలకు చెందిన కొందరు నాయకులు బెట్టింగ్ రూపంలో నిర్వహించుకున్నట్లు మరో సమాచారం. ఆత్మకూరు పట్టణంలో ఇప్పటి వరకు దాదాపుగా రూ.2కోట్లకు పైగా వైసిపి, టిడిపి అభ్యర్థుల గెలుపు ఓటమిలపై జరిగిన బెట్టింగ్‌లు ఉపందుకున్నాయి. ఏ అభ్యర్థి గెలుపు వరిస్తుందో ఆ పార్టీకి సంబంధించిన బెట్టింగ్ రాజాలు అదృష్ట వంతులు కానున్నారు. ఎన్నికల్లో సర్వసాదారణంగా ఇరు పార్టీల అభ్యర్థులు ఓటర్ల నాడిపట్టుకునేందుకు ఎవరికి అంతుచిక్కలేదు. ఏ పార్టీకి చెందిన అభ్యర్థి గెలుపు దీమా మా పార్టీదే అంటూ ముందుకు కొనసాగారు. బుదవారం పట్టణంలో బెట్టింగ్‌ల పర్వానికి మరింత ఉపు అందుకుందని చెప్పవచ్చు. ఏదిఏమైన్నప్పటికి శ్రీశైలం నియోజకవర్గంలో అభ్యర్థుల గెలుపు ఓటమిలపై జరుగుతున్న బెట్టింగ్‌లు మరింత జోరుగా కొనసాగించడం హాట్‌టాపిక్‌గా నియోజకవర్గంలో మారిందని చెప్పవచ్చు.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద స్ట్రాంగ్ సెక్యూరిటి..!

**- జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్**



కర్నూలు నూ స్సిటి, మే 15, ప్రభాతవార్తః కర్నూలు రాయలసీమ యూనివర్శిటిలో మూడు బ్లాక్‌ల్లో 16 స్ట్రాంగ్ రూం వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల భద్రతను కర్నూలు జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్ బుధవారం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సిసి కెమెరాల కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల యొక్క మూడంచల భద్రతలో మొదటిస్థాయిలో కేంద్రసాయిధ బలగాలు, రెండవస్థాయిలో ఆర్మ్‌డ్ రిజర్వు బలగాలు, తృతీయస్థాయిలో సివిల్ పోలీస్ బలగాలను మోహరించారు. స్ట్రాంగ్ రూం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది. ప్రతి స్ట్రాంగ్‌రూం పరిసరాల్లో సిసి కెమెరాల నిఘా ఉంది. ప్రతి స్ట్రాంగ్‌రూం వద్ద కేంద్ర, రాష్ట్ర పోలీస్ బలగాలతో గస్తీ ఏర్పాటు చేశాం. స్ట్రా ంగ్‌రూంలకు ఉన్నతస్థాయి అధికారులను ఇంచాఈర్జీలుగా నియమించాం. విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లు కూడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘీస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. స్ట్రాంగ్ రూం ఏర్పరచిన కేంద్రాల ఎంట్రెన్స్ గేట్‌లోపలికి పరిసరాల లోపలికి గుర్తింపుకార్డు లేని వ్యక్తులు లేదా, అనధికారి వ్యక్తులు, ఇతర వాహనాలకు అనుమతి లేదు. రాజకీయ పార్టీల అభ్యర్థులు వారి ఎజెంటు ఓటరు పెరిమిటర్ వరకు మాత్రమే వెళ్లాలి. రిటర్నింగ్ అధికారులు ఇన్నర్ పెరిమిటర్ వరకు వెళ్లాలి. స్ట్రాంగ్ రూంలకు ఒకే ప్రవేశ ద్వారం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నాం. గదికి డబుల్‌లాక్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగింది. స్ట్రాంగ్ రూం 24 గంటలు సాయిధ బలగాల రక్షణలో ఉంటుంది. సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుంది. స్ట్రా ంగ్ రూంలో అమర్చిన సిసి కెమెరాల కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సిసిసి కి కనెక్టు చేయబడ్డాయి. పారదర్శకంగా అత్యంత కట్టుదిట్టమైన భద్రతతో జూన్ 4న ఓటర్ల లెక్కింపు జరిగే వరకు దృశ్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు చర్యలు చేపట్టామన్నారు. స్ట్రాంగ్ రూంలకు సిసి టివి, కవర్‌రేజ్‌తో సహా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించడానికి గజిటెడ్ అధికారులతో పాటు పోలీస్ అధికారులు 24 గంటలు డ్యూటిలో ఉండే విధంగా చర్యలు చేపట్టాం. ఈవిఎం స్ట్రాంగ్‌రూంలు సెక్యూరిటి మరియు కారిడార్ మొదలైన వాటి యొక్క సీల్డ్ వేసిన డోర్‌లను కవర్‌చేసేవిధంగా సిసి టివి కవరేజ్ విడియోగ్రఫీ ఏర్పాటు చేశాం. స్ట్రాంగ్‌రూంలు తెరిచే ముందు మరియు మూసివేసే సమయంలో సిసి టివి కవరేజ్, విడియోగ్రఫీ మొత్తం సీలింగ్ ప్రక్రియ స్పష్టంగా కనిపించేవిధంగా ఏర్పాటు చేశాం. సిసి టివి పుటేజ్ డేటా నిల్వ ఉండే సిసి టివి కెమెరాలు అమర్చాం. ప్రతి ఎంట్రి ఎగ్జిట్ దగ్గర విజిట్ అధికారులు లాగ్‌బుక్‌లో సంతకాలు చేసేవిధంగా ఏర్పాటు చేశాం. ఇందులో పరిశీలకులుగా జిలా్ల ఎన్నికల అధికారి, లేదా జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీ, అపై అధికారులు ఉంటారు. జిల్లా ఎన్నికల అధికారి నుండి ఎప్పటికప్పుడు నివేధికలను చీఫ్ ఎన్నికల కమిషన్ అధికారికి పంపబడుతుంది. రాజకీయ పార్టీల అభ్యర్థుల పుకార్లు, అపోహాలను నమ్మోద్దు. తొందర పండకుండా నిర్ధారణకు అవసరమైతే ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలి. అపోహాలు, తప్పుడు సమాచారాలు నమ్మి జిల్లాలో ఏవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే పోలీస్‌శాఖ తీవ్రంగా పరిగణించి అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. జూన్ 4న ఓటర్ల లెక్కింపు ముగిసేవరకు ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుంది. అసాంఘీక శక్తులు, రౌడీషిటర్లపై ప్రతే ్యక పోలీసులు నిఘా కొనసాగుతుంది. జిల్లా ఎస్పీ వెంట కర్నూలు డిఎస్పీ కె విజయశేఖర్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐలు నాగరాజు యాదవ్, శ్రీనివాసరెడ్డి, కర్నూలు తాలూక సిఐ శ్రీధర్, ట్రాఫిక్ సిఐ గౌతమి, ఆర్‌ఐలు ఉన్నారు.

## ప్లాస్టిక్ నిషేదంపై సత్రాల వారితో సమావేశం..!



**శ్రీశైలంప్రాజెక్టు,మే15,ప్రభాతవార్త**
శ్రీశైలదేవస్థానంలో బుదువారంనాడు దేవస్థానం కార్యనిర్వహాణాదికారి డి.పెద్దిరాజు ఆధ్యక్షతన స్థానిక సత్రాల వారితో ప్లాస్టిక్ నిషేదంపై సమావేశం విస్తృతం సాగింది.ఈ సందర్భంగా ఈఓ మాట్లడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా దేవస్థానం-అటవిశాఖ సంయుక్తంగా శ్రీశైలక్షేత్రపరిదిలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేదించడం జరిగిందని తెలిపారు.ఈ విషయంపై సత్రాలలో వసతి పోందే భక్తులకు సత్ర యజమానాలు కూడా అవగాహన కల్పించాలన్నారు.అదే విధంగా ప్లాస్టిక్ నిషేదంకు స్థానిక సత్రాల వారు పూర్తిగా సహకారం అందించాలని కోరారు.ఈక్రమంలోనే సత్రాల వారు రెండు చెత్తకుండిలను ఏర్పాటు చేసి తడి చెత్తను,పోడిచేత్తను విడివిడిగా వేయలన్నారు.ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల స్థానంలో మట్టి లేదా స్టీలు లేదా రాగి సీసాలను వినియేగించల న్నారు.అదే విధంగా ప్లాస్టిక్ క్యారిబ్యాగులకు బదులుగా కాగితం,జనపనారా,గుడ్డసంచులను వాడాలన్నారు.భక్తుల సౌకర్యార్ధమై దేవస్థానం పలుచోట్ల మొత్తం 30కి పైగా ఉచిత వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.ఈ నిషేదంపై ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఈఈ వి.రామకృష్ణ, రెవిన్యూ ఏఈఓ బి.మల్లికార్జునరెడ్డి,పర్యవేక్షకులు అయ్యన్న,శివప్రసాద్,ఏపిఆర్ఓ శివరెడ్డి తదితరలు పాల్గోన్నారు.

## విలేజ్ సర్వేర్‌పై దాడి చేసిన మండల సర్వేర్‌పై.. కేసు నమోదు..!

: రౌడిలతో దాడి చేయించిన మండల సర్వేర్‌ను సస్పెండ్ చేస్తారా
: కారులో ఎక్కించుకోని తోటి ఉద్యోగిని లెక్కచేయకుండా దాడులు, బెదరింపులు
: ఆత్మకూరు పోలీసు స్టేషన్‌లో మండల సర్వేర్ రాజశేఖర్‌పై కేసు నమోదు

**ఆత్మకూరు మే15,ప్రభాతవార్త:**
ఈనెల 13వతేది అర్ధరాత్రి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న విలేజ్ సర్వేర్ నాగబాబుపై ఆత్మకూరు మండల సర్వేర్ రాజశేఖర్ రౌడి ముఖాలతో కలసి కారులో దాడి చేసి బెదరింపులకు గురి చేసిన సంఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసిన్నట్లు అర్బన్ సిఐ లక్ష్మినారాయణ బుదవారం మీడియాకు తెలియజేశారు. ఆయన తెలిపిన వివరాలు ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయంలో విదులు నిర్వహిస్తున్న మండల సర్వేర్ రాజశేఖర్, అతనితో పాటు బయటి వ్యక్తులతో కలసి విలేజ్ సర్వేర్‌నాగబాబును నీతో మాట్లాడి ఆఫిసు దగ్గరకు రా పిలచుకోని కారులో ఎక్కించుకోని అర్ధరాత్రి సమయంలో విధులు నిర్వహించమంటే నాకు ఎదురు సమాదానం చెబుతావా అంటూ ముఖంపై, మెడలపై నాగబాబును పిది గుద్దులతో దాడి చేసిన సంఘటన వెలుగులోకి రావడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని వివరించారు.
మండల సర్వేర్‌పై కేసు నమోదు చేయడంతో ఉన్నతాదికారులు సస్పెండ్ చేస్తారా.. తోటి ఉదో ్యగులను సమానంగా చూస్తూ అన్ని విదాలుగా ముందుండి బాధ్యతగా నడిపించాల్సిన అధికారి ఏక పక్ష నిర్ణయాలతో చేసిన అధికార ఆహంకారంతో విలేజ్ సర్వేర్‌పై మండల సర్వేర్ రాజశేఖర్ దాడి చేసి బెదరింపులకు పాల్పడిన సంఘటనపై ఆత్మకూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడంతో విధి నిర్వహాణ ఉన్న ఉద్యోగిపై రౌడి ముఖాలతో దాడి చేయించిన రాజశేఖర్‌పై జిల్లా ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తారా లేక మరోక విలేజ్ సర్వేర్‌పై దాడి చేసేంత వరకు అలాగే విదులో కొనసాగిస్తారాఅనే విషయాని వేచిచూద్దాం. ఏదిఏమైన్నప్పటికి తప్పు చేసిన అహంకారి అధికారులపై ఆధారాలు ఉన్నప్పటికి విలేజ్ సర్వేర్‌పై దాడి చేసిన ప్రాణాలను తీసే ప్రయత్నం చేసిన ధన మదంతో కళ్లుమూసుకోని విధులు నిర్వహిస్తున్న ఇలాంటి అహంకారి ఉద్యోగులపై సస్పెండ్ వేటు ఉన్నతాధికారులు వేయాలని పలువురు మండలాల విలేజ్ సర్వేర్‌లు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.



# రైతులను ఊరించి.. ఉసూరుమనిపించి..!

(మొదటి పేజీ తరువాయి ) :

మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం,కోసిగి,పెద్దకడబూరు,మంత్రాలయం తదితర నాలుగు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది.ఇందులో రైతులు సాగుచేసిన పత్తి,మిరప,వరి,ఉల్లి,ఆముదం తదితర పంటలకు నష్ట పరిహారం మంజూరు చేయడానికి పూనుకుంది.ఈ పంటల్లో అత్యధికంగా పత్తి,మిరప పంటలకు హెక్టారుకు అనగా రెండున్నర ఎకరాలకు గాను రూ.17,000 మంజూరు చేయాలని ప్రకటించింది.రైతులకు నష్టపరిహారం మంజూరు చేయడానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి గత రెండునెలల క్రితం బటన్ నొక్కారు.అయితే నేటివరకు నష్టపరిహారం నిధులు రైతుల ఖాతాల్లో జమకాలేదు.రైతులు మాత్రం నష్టపరిహారం నిధులు తమ ఖాతాల్లో నేడు పడతాయి,రేపు పడతాయి అంటూ వేయికళ్ళతో ఎదురు చూస్తున్నారు.వివరాల మేరకుమంత్రాలయం మండలంలో సుమారు 7275.45 హెక్టార్ల పంట నష్టపోగా 9642 మంది రైతులకు రూ.12,22,40,148 నష్టపరిహారం మంజూరయ్యింది.అదేవిధంగా కౌతాళం మండలంలో 16,247 హెక్టార్ల పంట నష్టపోగా 17,882 మంది రైతులకు గాను సుమారు రూ.27,45,45,845 నష్ట పరిహారం ప్రభుత్వం మంజూరు చేసింది.కోసిగి మండలంలో 9497 హెక్లార్ల పంట నష్టపోగా 12,230 మంది రైతులకు గాను రూ.15,84,58,055 ప్రభుత్వం మంజూరు చేసింది.పెద్దకడబూరు మండలంలో 9804 హెక్టార్ల పంట నష్టపోగా 15,674 మంది రైతులకు గాను రూ.16,34,16,218 నష్ట పరిహారంమంజూరు చేసింది.మొత్తం నియోజకవర్గంలోని నాలుగ మండలాలకు కలిపి రూ.71,86,60,266 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు అధికారులు తెలియజేశారు.నాయకులు సైతం రైతుల పక్షపాతి మా ప్రభుత్వం అంటూ అందులో భాగంగానే రైతులకు పంట నష్టపరిహారం మంజూరు చేసిందని వారి ప్రసంగాల్లో ఊదరగొట్టారు.అయితే ఈ నిధులు నేటివరకు రైతుల ఖాతాల్లో జమ కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఎన్నికల స్టంట్‌కోసమే సిఎం ఈ నిధులు మంజూరు చేయడానికి బటన్ నొక్కారా లేక నిజంగానే రైతులను ఆదుకోవాలనే సదుద్దేశంతోనే బటన్ నొక్కారా అంటూ నియోజకవర్గంలోని రైతులు ప్రశ్నిస్తున్నారు.అయితే రైతులకు అందించే నిధులు ప్రభుత్వం పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు రావడంతో రైతులు ఏమి చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.పంట నష్టపరిహార నిధులు వచ్చిఉంటే ఈ ఖరీఫ్‌సీజన్‌లో కనీసం పెట్టుబడికైనా వచ్చేదని రైతులు తెలుపుతున్నారు.అయితే రైతులు పంట నష్టపరిహారంపై పెట్టుకున్న ఆశలన్నీ అడియాశలే అయినట్లు రైతులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం నష్టపరిహార నిధలు రైతుల ఖాతాల్లో జమ చేస్తుందా లేక రైతులు పూర్తిగా ఈ నిధులను మరచిపోవాలి ్సందేనా అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు.

# ఆలూరులో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి గెలుపు ఖాయం

– అధిక సీట్లు వైసిపి అభ్యర్థులవే



**ఆస్పరి,మే 15,ప్రభాతవార్త :** ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గం నుంచి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి గెలుపు ఖాయమని వైసిపి నాయకులు గుడిసె మహానంది,మసాల ప్రకాష్‌లు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఐదేళ్లపాటు పేదప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో ధైర్యం నింపారన్నారు. 52నెలల్లో జగన్ సుభిక్షమైన పరిపాలన అందించారని అందుకే మళ్లీ వైసిపి పార్టీని అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారని తెలిపారు. జూన్ 4న వెలువడే ఎన్నికల ఫలితాలు అనంతరం రాష్ట్రంలో జనం ఆనందోత్సవాల్లో మునిగెత్తి వైసిపి ప్రభంజనం రాష్ట్రమంతా సృష్టించి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందచేసి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తారన్నారు. రాష్ట్రంలో ముందుగానే దేవుడు కరుణించి ఓటు వేసినందుకు ప్రజలకు సహకరించి జగన్‌మోహన్‌రెడ్డికి భగవంతుడు అండగా నిలిచారన్నారు. తమ ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షిని ఆశీర్వదించినందుకు మండలంలోని ప్రజలు,నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో వైసిపి ఎంపిపి లింగమ్మ తనయుడు తెవుల ప్రకాష్ యాదవ్,ఎంపిటిసి మహాలక్ష్మి భర్త తిమ్మప్ప,వైకాపా నాయకులు కాక ప్రభాకర్ యాదవ్,వీరేంద్ర,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రెడ్ నక్కీ రామన్న అశయాల కోసం పనిచేద్దాం




– సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

**బేతంచెర్ల, మే 15, ప్రభాతవార్తః** అమరజీవి కామ్రెడ్ నక్కీ రామన్న పార్టీ కోసం పనిచేసిన ఆశయాలను సాధించేందుకు ప్రతిఒక్కరం పనిచేద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు. నక్కీ రామన ్న 35వ వర్థంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం నందు రంగనాయుడుతో పాటు ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మోట రాముడు, సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ బుధవారం నక్కీ రామన ్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో రెండు మూతా రాజకీయ నాయకుల మధ్య నలుగుతున్న పేదల కోసం అనాడు కామ్రెడ్ నక్కీ రామన్న ఎర్రజెండా చేతపట్టుకొని గ్రామ గ్రామాన తిరుగుతూ భూస్వామ్య పెత్తందారి అగడాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నడిపిన చరిత్ర ఉందన్నారు. భూమి లేనిపేదలకు భూమి దక్కాలని దున్నివాడిదే భూమి అని భూస్వాముల చేతుల్లో నుండి పోరాడి పేదలకు భూములు పంచారన్నారు. పేదల కోసం పోరాటం చేసి స్వేచ్ఛ కలిగించాలని చేసిన ఉద్యమాల్లో పెత్తందార్లలంతా ఏకమై దాదాపు 11 సార్లు నక్కీ రామన్నపై హత్యప్రయత్నాలు జరిగినప్పటికి తాము నమ్ముకున్న సిద్ధాంతాన్ని ముందుకు తీసుకుపోయిన కా మ్రెడ్ అని నక్కీ రామన్నను కొనియాడారు. తన ప్రాణాలకు హాని ఉందని తెలిసినా పేదల పక్షాన నిలిచి భూస్వామ్య పెత్తందారి వ్యవస్థలతో పాటు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసిన నక్కీ రామన్న స్ఫూర్తితో ప్రతిఒక్కరు పనిచేయాలని వారు పిలుపునిచా ్చరు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి టి తిరుమలేష్, దస్తగిరి, పట్టణ కార్యదర్శి నాగరాజు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, మండల నాయకులు యల్లా కృష్ణ, ప్రదీప్, కార్తీక్, సాయి, రాజా, రమేష్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం స్వాధీనం

– ఒక కారు, 20 బాక్స్‌ల మద్యం సీజ్

**ఆదోనిటౌన్, మే15, ప్రభాతవార్త;** మండలంలోని విరుపాపురం గ్రామ సమీపంలోని తంగరడోణ ఆర్చ్ వద్ద కర్ణాటక మద్యం తరలిస్తూ ముగ్గురు వ్యక్తులు పట్టుబడినట్లు సెబ్ సీఐ విన్నీలత బుధవారం విలేకరులకు తెలిపారు. పక్కా సమాచారం మేరకు సెబ్ సిబ్బందితో కలిసి దాడులు చేయగా, కారులో 20 మద్యం బాక్సులు (1920 టెట్రా ప్యాకెట్లు) అక్రమంగా తరలిస్తూ ఆస్పరి మండలం డి.కోటకొండకు చెందిన పాపన్న, తురువగల్లుకు చెందిన నరసన్న, మూసానపల్లికి చెందిన ధనుంజయలను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఒక కారును, మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. అక్రమ మద్యం, నాటుసారా తయారీ, సరఫరా చేసే వారు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ సిబ్బంది సోమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



# బాధితా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**ఆదోనిలీగల్, మే15, ప్రభాతవార్త;** మండలంలోని పెద్దతుంబళం గ్రామంలో అబ్బుహుసేన్ పీరా బుధవారం ఆకస్మికంగా మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి వెంటనే కాంట్రాక్టర్ బసవరాజు ద్వారా రూ.5 వేలు బాధితా కుటుంబానికి అందించారు. కాంట్రాక్టర్ బసవరాజు బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అబ్బుహుసేన్ పీరా మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో వైసీపీ నాయకులు చిన్నహనుమంతప్పరెడ్డి, తాహెర్‌బాషా, నాగరాజుగౌడ్, మౌలా, హాజీ తదితరులు ఉన్నారు.

# మెరిట్ అధారంగా త్రిబుల్ ఐటీ అడ్మిషన్లు




**నంద్యాల విద్య, మే 15, ప్రభాతవార్తః**

రాష్ట్రంలోని 4 త్రిబుల్ ఐటిల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తులకు రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం అడి ్మషన్లను మెరిట్ అధారంగా నిర్వహించనున్నారు. నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు, కళాశాలల్లో 6 సంవత ్సరాల బిటెక్ సమీకృత ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కలుగనున్నాయి. 10వ తరగతి పరీక్షల్లో వచ్చిన మార్కుల అధారంగా మెరిట్ పద్ధతిలో ప్రవేశాలు కల్పిస్తారు. నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ హైస్కూల్స్, మున్సిపల్ హైస్కూల్స్‌లో చదివిన విద్యార్థులకు వారి మార్కుల అధారంగా 4 శాతం డిప్రేవేషన్ అదనంగా కలుపుతారు. సాంఘీకంగా ఆర్థికంగా వెనకబాటుకు గురైన విద్యార్థులకు ఇచే ్చ వేయిటేజ్‌గా పేర్కొంటారు. 85 శాతం సీట్లను స్థానికంగాను, మిగిలిన 15 శాతం మెరిట్ కోటాలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు కేటాయిస్తారు. ఒక్కొక్క కళాశాలల్లో 1000 సీట్లు ఉంటాయి. ఈడబ్ల్యుఎస్ కోటాలో మరో 100 సీట్లు ఉంటాయి. మొత్తం నాలుగు కళాశాలల్లో 4400 సీట్లకు దరఖాస్తులను జూన్ 25 సాయం త్రం వరకు అన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇందులో ప్రభుత్వ నిబంధనల మేరకు ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, బిసి-ఎ 7 శాతం, బిసి -బికి 10 శాతం, బిసి-బి 10 శాతం, బిసి-సికి 1శాతం, బిసి-డికి 7 శాతం, బిసి-ఈకి 4 శాతం చొప్పున రిజర్వేషన్ సౌకర్యం అమలు చేస్తారు. ప్రతే ్యక సీట్ల కింద వికలాంగులకు 5 శాతం, సైనిక ఉద్యోగ పిల్లలకు 2 శాతం, ఎన్‌సిసి విద్యార్థులకు 1 శాతం, స్పోర్ట్స్ కోటా కింద 0.5శాతం, భారత్ స్కౌట్స్ అండ్ గైస్ కోటా కింద 0.5 శాతం సీట్లను భర్తీచేస్తారు. ప్రతి క్యాటగిరిలో 33.33 శాతం సీట్లను సమాంతరంగా బాలికలకు కేటాయిస్తారు. ఈత్రిబుల్ ఐటిల్లో చేరిక కోసం గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కువగా అసక్తి చూపుతుండడం విశేషం. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో నాలుగు క్యాంపస్‌ల్లో కూడ మొదటి విడత పూర్తికాకపోతే 2, 3 లిస్టుల్లో కూడ అర్హులైన అభ్యర్థులను నిబంధనల మేరకు ఎంపిక చేసుకుంటారు.

# కొనసాగుతున్న వేసవి శిక్షణా తరగతులు..

– విద్యార్థుల్లో చదువులో రాణించాలి ; గ్రంథాలయాధికారిణి కె.సుజాత



**ఆదోనిలీగల్, మే15, ప్రభాతవార్త;** ఆదోనిశాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుంచి జూన్ 7వ తేదీ వరకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారిణి కె.సుజాత బుధవారం తెలిపారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ వేసవి శిక్షణా తరగతుల్లో విద్యార్థినీ, విద్యార్థులకు నీతికథలు చెప్పడం, విద్యార్థులచే సారాంశం చెప్పించడం, బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్, చిత్రలేఖనం, పెయింటింగ్, యోగా, ఆటలు, డాన్స్ తదితర తరగతులు నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల్లో స్టేజ్ ఫియర్ (భయం) పోగొట్టడం, వారిలో మేధాశక్తిని పెంపొందించడం, వారిని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దే చైతన్యవంతులుగా చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అళ్లగడ్డలో భగ్గుమన్న.. పాతకక్షలు..!

(మొదటి పేజీ తరువాయి ) :

చాలా కాలంగా వార్ కొనసాగుతుంది. భూమా బ్రతికిఉన్నప్పుడు అయన బినామి ఎవినే అయితే అయన మరణాంతరము ఎవి అస్తులు ఏమి తన పేరు మీద లేదని చేతుల ఎత్తి వేవారనే వాదనలు ఉన్నాయి. దీనితో అఖిలప్రియకు ఎవికి వార్ కొనసాగుతుంది. ఈపరంపరలోనే ఎవిపై కొందరు రెక్కి నిర్వహించారని వాదనలుచ ఉన్నాయి.అలాగే నారాలోకేష్ పాదయాత్ర సమయంలో నంద్యాల మండలంలోని కొత్తపల్లె వద్ద లోకేష్ ఎదుటనే ఎవిపై దాడి జరిగింది.ఈ దాడిలో ప్రస్తుత బాదితుడు నిఖిల ప్రదాన పాత్ర పోషించాడనే వాదనలు ఉన్నాయి. దానిని మనసులోపెట్టుకుని మంగలవారము అర్ధరాత్రి నిఖిల్ అఖిలప్రియ ఇంటి బయట పహరా కాస్తుండగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కారుతో డీకొట్టారని అంటున్నారు.దీనితో నిఖిల్ కింద పడగా అతనిపై ఇనుపరాడ్లతో విసక్షనారహితంగా కొట్టి గాయపరచారు దీనితో అర్ధరాత్రే అతనిని అళ్లగడ్డ అసుపత్రికి తరలించి అక్కడి నుండి నంద్యాల ప్రభుత్వం అసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అక్కడ నిఖిల్ కోలుకుని తనపై దాడి చేసిన వారిని గుర్తుపట్టగలని దాడికి పాల్పడిన వారు ఎవి.కిశోరురెడ్డి వర్గాలనే పోలీసులు ముందుకు వాంగుమూలం ఇచ్చినట్లు సమాచారము.అయితే కొందరి పోటోలు అతని ముందుకు పోలీసులు ఉంచినట్లు సమాచారము వారితో ఒకరిని నిఖిల్ గుర్తించాడని కాని పోలసులు ఎవరని ఇంకా దృవీకరించలేదు. మొత్తం మీద అళ్లగడ్డలో పాతకక్షలు మళ్లి భగ్గుమన్నాయి.ఇది ఇంతటితో అగుతుందా లేక మళ్లి రావన కాష్టములాగా రగులుతుందా అనే ప్రశ్నార్ధకం

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలంప్రాజెక్టు,మే15,ప్రభాతవార్త :**

శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)బుదువారంనాడు శ్రీఅభయాంజనేయస్వామి భజన సంఘం,గుంటూరు వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీవిఘ్నేశ్వరా శివుని కుమారా,అభిషేకము చేద్దాం రండి,శివనామమే,శ్రీశైలమల్లన్న శంభోశంఖర,చాలదా ఈజన్మ శంభోశంఖరా,శ్రీగిరి భ్రమరాంబికా మొదలైన భక్తి గీతాలను ఆళ్ళ అరుణకుమారి, ఎ.శ్రీనివాసరెడ్డి,వి.వెంకటరత్నం,ఎ.లక్ష్మి తదితరులు అలాపించారు.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# చదరంగం పోటీలతో విద్యార్థుల్లో ఏకాగ్రత



**నంద్యాల విద్య, మే 15, ప్రభాతవార్తః** చదరంగం పోటీల్లో విద్యార్థులు పాల్గొనడం ద్వారా వారిలో ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా చదువుల్లో కూడ రాణించడానికి అవకాశం ఉంటుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. బుధవారం ప్రైవేట్‌లో జిల్లాస్థాయి చదరంగం పోటీలను ప్రారంభించారు. డైరెక్టరు మునిశేఖర్, వసంతకుమార్, నందగోపాల్, రామసుబ్బారెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతర సాధన ద్వారా క్రీడల్లో ఉన్నతస్థాయికి చేరుకోవచ ్చని సూచించారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను విజయవాడ, సత్యసాయి జిల్లాల్లో జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో నంద్యాల జిల్లా జట్టును ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈపోటీలలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 60 మంది చదరంగం క్రీడాకారులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**పెద్దకడుబూరు రూరల్,మే 15,ప్రభాతవార్త**

మండల పరిధిలోని కంపాడు గ్రామానికి చెందిన బోయ అరవ ఉసేనమ్మ బుధవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న తెదేపా యువ నాయకులు కంపాడు మురళీ నాయుడు వారి స్వగృహానికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు రూ.5వేలు అందచేశారు. భవిష్యత్తులో భాదిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు మురళీ,మందకళ్లు, రామాంజి,నరసన్న,మళ్లీ, బజ్జప్ప,ఉరుకుందు,కామప్ప,చిరంజీవి,రంగన్న,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనికి వెళ్తున్న మహిళపై దున్నపోతు దాడి



**ఆలూరు,మే 15,ప్రభాతవార్త**

ఉపాధి పనికి వెళ్తున్న మహిళపై దున్నపోతు దాడి చేసిన సంఘటన బుధవారం చిప్పగిరి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. చిప్పగిరి గ్రామానికి చెందిన తలారి గౌరమ్మ అనే మహిళ ఉపాధి పనులకు వెళ్తుండగా ఎంపిడిఓ కార్యాలయ సమీపంలో దున్నపోతు సదరు మహిళపై విచక్షణరహితంగా దాడి చేసింది. గమనించిన తోటి ఉపాధి కూలీలు దున్నపోతును తరిమేందుకు ప్రయత్నించగా మరింత రెచ్చిపోయిన దున్నపోతు గౌరమ్మపై మరొక్కసారి విరుచుకుపడి దాడికి పాల్పడింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన గౌరమ్మను గుంతకల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చేర్చి చికిత్స అందిస్తున్నారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని తోటి ఉపాధి కూలీలు,కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

# అర్ధరాత్రి ఆళ్లగడ్డలో హత్యయత్నం

**ఆళ్లగడ్డ, మే 15, ప్రభాతవార్తః**

ఆళ్లగడ్డ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖీల ప్రియ దగ్గర బాడీగార్డ్‌గా పనిచేస్తున్న నిఖీల్ అనే యువకుడిపై మంగళవారం అర్ధరాత్రి నంద్యాల నుంచి వెహికల్‌లో వచ్చి భూమా అఖీల ప్రియ ఇంటి దగ్గర హత్యయత్నం చేశారు. నిఖీల్ అనే యువకుడు గతంలో లోకేష్ పాదయాత్రలో ఎవి సుబ్బారెడ్డిపై చేయి చేసుకున్న యువకుడిగా గుర్తించారు. ఎవి సుబ్బారెడ్డి మనుష్యులే ఈహత్యయత్నం చేసుంటారని భూమా అఖీల ప్రియ వర్గం అనుకుంటున్నారు. నిఖీల్ పరిస్థితి విషయంగా ఉండడంతో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు ఎవి సుబ్బారెడ్డితో పాటు మరో నలుగురిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కోనేరులో భక్తుల కోలాహలం







మహానంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లా, మహానంది మండలం లోని రెవెన్యూయేతర గ్రామం. ఇది మహానంది మండలానికి కేంద్రం. నల్లమల కొండలకు ఇది తూర్పున ఉంది. దాని చుట్టూ అడవులు ఉన్నాయి. మహానందికి 15 కిలోమీటర్ల పరిధిలో నవ నందులుగా పిలువబడే తొమ్మిది నంది పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. నవ నందులలో మహానంది ఒకటి. ఇక్కడ ఒక ముఖ్య పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మహానందీశ్వర స్వామి ఆలయం ఉంది. ఇది మహా శివుడు మహానంది రూపంలో వెలసిన పుణ్యక్షేత్రం. శివుని గొప్ప ఉత్సవంగా పేరొందిన మహా శివరాత్రిని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, లేదా మార్చిలో ఘనంగా ఇక్కడ ఉత్సవం జరుగుతుంది. ఈ పురాతన ఆలయం సా.శ. 7 శతాబ్దం నాటిది. 10వ శతాబ్దపు పలకల శాసనాలు ప్రకారం ఈ దేవాలయం అనేక సార్లు మరమ్మత్తులు జరిగినట్లుగా, పునర్నిర్మించబడినట్లు తెలుపుతున్నాయి.

మహానంది ప్రభాతవార్త



**చరిత్ర :** మహానందీశ్వరాలయం, మహానందిఇక్కడ గల స్వామి మహానందీశ్వరుడు, అమ్మవారు కామేశ్వరీ దేవి. ఇక్కడి మహానందీశ్వర దేవాలయం 7వ శతాబ్దినాటిది ఈ ఆలయ శిల్పశైలిని బట్టి ఇది బాదామి చాళుక్య చక్రవర్తి వినయాదిత్యుని పాలనాకాలం (680-696) నాటిదని అంచనా. ఇచ్చట గల శివలింగం ఎత్తుగా కాక కొంచెం తప్పటగ వుంటుంది. పుట్టలో గల స్వామివారికి ఆవు పాలు ఇస్తుండగా కోపించిన యజమాని ఆవుని కొట్టగా పుట్టలో గల స్వామివారిని ఆవు తొక్కుట వలన లింగం కొంచెం అణిగివుంటుందని కథనం. ఆవు గిట్ట గుర్తు లింగముపై వుంటుంది. ఇచ్చట శుద్ధ స్ఫటిక వర్ణంలో కనిపించే జలం జలజలా ప్రవహించే దృశ్యం మహానంది ప్రత్యేకత. ఈ పుష్కరిణిలు విశ్వబ్రాహ్మణ శిల్పుల పనితనాన్ని తెలియచేస్తుంది. ప్రధాన ఆలయానికి ఆలయ ముఖ ద్వారం గోపురానికి మధ్యలో ఉన్న పుష్కరిణి లోనికి స్వచ్ఛమైన నీరు సర్వ వేళలా గోముఖ శిలనుండి ధారావాహకంగా వస్తుంటుంది. ప్రధాన ఆలయంలోని లింగం క్రింద భూమిలో ఐదు నీటి ఊటలు ఉన్నాయి. లింగం క్రింద నుండి నీరు ఊరుతూ వుంటుంది. ఆ నీరు పుష్కరిణిలోనే బయటకు కనిపిస్తుంది. అందులోనికి వచ్చిన నీరు గోపురం ముందున్న రెండు గుండాల ద్వారా బయటకు పారుతుంది. ఈ నీరు బయటకు ప్రవహించే మార్గాల అమరిక వలన పుష్కరిణిలో నీరు ఎల్లప్పుడు ఒకే స్థాయిలో (1.7 మీటర్లు) నిర్మలంగా, పరిశుభ్రంగా ఉంటుంది. ఈ నీరు ఎంత స్వచ్ఛంగా వుంటుందంటే నీటిపై కదలిక లేకుంటే నీరున్నట్టే తెలియదు. ఇక్కడి శివలింగం కింది నుంచి ఏడాది పొడవునా ఒకేస్థాయిలో స్వచ్ఛమైన ఔషధ గుణాలున్న నీటి ప్రవాహం కొనసాగుతుంటుంది. వేసవిలో చల్లగా.. శీతాకాలంలో వెచ్చగా, వానాకాలంలోనూ మలినాల్లేకుండా తేటగా.. సూది సైతం స్పష్టంగా కనబడేస్థాయి స్వచ్ఛతతో ఉండటం ఈ నీటి ప్రత్యేక లక్షణం! ఐదున్నర అడుగులు లోతున్నా క్రిందనున్న రూపాయి బిళ్ల చాల స్పష్టంగా కనబడుతుంది. ఆలయ ఆవరణంలో కొన్ని బావులున్నాయి. అన్నింటిలోను ఇలాంటి నీరే ఉంటుంది. ఈ నీటిని తీర్థంగా భక్తులు తీసుకెళతారు. ఈ మహానంది క్షేత్రంలో ఊరే నీరు సుమారు 3000 ఏకరాలకు సాగు నీరు అందజేస్తుంది. ఇచ్చట బ్రహ్మ, విష్ణు, రుద్ర గుండాలు (పుష్కరుణులు) ఉన్నాయి. మహాశివరాత్రి పుణ్యదినాన లింగోద్భవసమయలో అభిషేకం, కళ్యాణోత్సవం, రథోత్సవాలు జరుగుతాయి. కోదండరామాలయం, కామేశ్వరీదేవి ఆలయం ఇతర దర్శనీయ స్థలాలు. మహానందికి 18 కిలోమీటర్ల పరిధిలో తొమ్మిది నంది ఆలయాలు ఉన్నాయి. వీటన్నిటినీ కలిపి నవ నందులని పేరు. ఈ ఆలయంలో మరో ప్రత్యేకత ఉంది. అదేమంటే, గర్భాలయానికి ప్రక్కన ఒక శిలా మండపం ఉంది. అది నవీన కాలంలో చెక్కిన శిల్పాలు. ఆ శిలా స్థంబాలపై ఆ శిల్పి తల్లి తండ్రుల శిల్పాలు చెక్కి తల్లి దండ్రులపై తనకున్న భక్తిని చాటుకున్నాడు. అదే విధంగా స్థంబాలపై, గాంధీ మహాత్ముని ప్రతిమ, ఇందిరా గాంధి ప్రతిమ, జవహర్ లాల్ నెహ్రూ ప్రతిమలను చెక్కి తనకున్న దేశ భక్తిని చాటుకున్నాడు. ఈ క్షేత్రం 19వ శతాబ్ది తొలిభాగంలో కీకారణ్యంగా ఉండేది. 1830లో ఈ ప్రాంతానికి కాశీయాత్ర లో భాగంగా వచ్చిన యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య తన కాశీయాత్రాచరిత్రలో భాగంగా ఆ వివరాలు వ్రాశారు. గుడి చుట్టూ సకలఫల వృక్షాలూ ఉండేవనీ, గుడి సమీపంలో ఒక గుడిసె కూడా ఉండేది కాదని అతని వ్రాతల వల్ల తెలుస్తుంది. అప్పట్లో అన్ని వస్తువులు బసవాపురం నుంచి తెచ్చుకోవాల్సి వచ్చేది. చివరకు నిప్పు దొరకడం కూడా ప్రయాసగానే ఉండేదని వ్రాశారు. రాత్రిపూట మనుష్యులు ఉండరనీ తెలిపారు. అర్చకునిగా తమిళుడు ఉండేవారనీ, వచ్చినవారు తామే శివునికి అభిషేకం చేసి పూజించేందుకు అంగీకరించేవారని తెలిపారు. అర్చకుడు ప్రతిదినం ఉదయం తొలి జాముకు వచ్చి ఆలయగర్భగుడి తెరిచేవారు. గోసాయిలు, బైరాగులు రెండు మూడు రోజులు ఆ స్థలంలోనే ఉండి పునశ్చరణ చేసేవారు. మొత్తానికి 1830ల

నాటికి ఇది పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధమైనా సౌకర్యాలకు తీవ్రమైన ఇబ్బంది ఉండేది. %ళి5ఠి% నంద్యాల నుండి మహానందికి బస్సు సౌకర్యం ఉంది. గిద్దలూరు-నంద్యాల మార్గంలో ఉన్న గాజులపల్లె, ఇక్కడికి సమీప రైల్వే స్టేషను. %ళి6ఠి

క్షేత్రచరిత్ర/స్థలపురాణం

**నంది విగ్రహం, మహానంది పుణ్యక్షేత్రం :** పూర్వీకులు తెలిపిని కథానుసారం.. ఒక రుషి నల్లమల కొండల్లో చిన్న ఆశ్రమం ఏర్పాటు చేసుకొని కుటుంబంతో జీవించేవాడు. అతడు శిలాభక్షకుడై ఎల్లప్పుడు తపోధ్యానంలో నిమగ్నమై ఉండేవాడు. ఆ మేరకు ఆయన్ను అంతా శిలాదుడని (శిలాద మహర్షి) పిలిచేవారు. భార్య తమకు దైవప్రసాదంగా ఒక కుమారుడు ఉంటే బాగుంటుందని ఆకాంక్షించగా.. ఆమె కోరికను తీర్చేందుకు శిలాదుడు ఆ సర్వేశ్వరుడిని గురించిన అత్యంత నిష్టతో తపస్సు ప్రారంభించాడు. కొన్నాళ్లకు అతని భక్తికి మెచ్చిన మహేశ్వరుడు అతని చుట్టూ పుట్టగా వృద్ధి చెందాడు. ఇంకొన్నాళ్ల ఘోర తపస్సు అనంతరం శివుడు ప్రత్యక్షమై... కావల్సిన వరాలు కోరుకొమ్మన్నాడు. దేవాధిదేవుడ్ని చూసిన పారవశ్యంలో శిలాద మహర్షి భార్య కోరిన కోరిక మరిచిపోయాడు! మహాదేవా.. నీ దర్శన భాగ్యం లభించింది. ఇంతకన్నా నాకు ఇంకేమి కావాలి? నిరంతరం నన్ను అనుగ్రహించు తండ్రీ.. అని వేడుకున్నాడు. అయితే దయాళువైన పరమశివుడు మహర్షి మరిచిన భార్య ఆకాంక్షనూ గుర్తుంచుకుని.. మీ దంపతుల కోరిక సిద్ధించుగాక అని దీవించి వెళ్లిపోయాడు. ఆమేరకు పుట్ట నుంచి ఒక బాలుడు జన్మించాడు. శిలాదుడు వెంటనే భార్యను పిలిచి ఇదిగో నీవు కోరిన ఈశ్వర వరప్రసాది... మహేశ్వరుడు అనుగ్రహించి ప్రసాదించిన మన కుమారుడు.. అంటూ ఆ బాలుడిని అప్పగించాడు. వారు ఆ బిడ్డకు ‘ మహానందుడు’ అనే పేరు పెట్టారు. అనంతరం మహానందుడు ఉపనయనం అయ్యాక గురువుల దగ్గర అన్ని విద్యలు నేర్చాడు. తల్లిదండ్రుల అనుమతితో శివుని గురించి తపస్సు చేశాడు. అతని కఠోర దీక్షకు మెచ్చిన పరమశివుడు పార్వతీదేవితో సహా ప్రత్యక్షమై వత్సా.. వరం కోరుకో.. అనగా.. మహానందుడు... దేవాధిదేవా.. నన్ను నీ వాహనంగా చేసుకో... అని కోరాడు. అలాగే అని వరమిచ్చిన శివుడు ‘మహానందా.. నీవు జన్మించిన ఈ పుట్ట నుంచి వచ్చే నీటి ధార కొలనుగా మారి అహర్నిశలూ ప్రవహిస్తూ, సదా పవిత్ర వాహినిగా నిలుస్తుంది. చుట్టూ 80 కి.మీ.ల దూరం మహానంది మండలంగా ఖ్యాతి చెంది పరమ పవిత్ర క్షేత్రంగా విరాజిల్లుతుంది. అని వరమిచ్చాడు. తాను ఇక్కడి నవనందుల్లో లింగరూపుడిగా ఉంటానని వరం అనుగ్రహించాడు.

**మహానందీశ్వరాలయ కోనేరు, మహానంది**

ఈ క్షేత్రంలో ఒకప్పుడు ఒక పుట్ట ఉండేది. ఆపుట్టమీద రోజూ ఒకకపిలగోవు వచ్చి పాలు వర్షిస్తూ ఉండేది. పశువులకాపరి ఒక ఇది చూచాడు. పుట్టక్రింద బాల శివుడు నోరుతెరచి ఈపాలు త్రాగుతుండేవాడు. ఈదృశ్యం ఆగొల్లవాడు పెద్దనందునితో చెప్పాడు. నందుడువచ్చి చూచాడు. ఆదృశ్యం కంటబడింది. తన్మయుడయ్యాడు. గోవు భయపడింది. అవు పుట్టను తొక్కి పక్కకు పోయింది. ఆ గిట్టలు ఆపుట్టమీద ముద్రితమైనవి. ఇవాల్టికు కూడా అవి మనం చూడవచ్చును. నందుడు తను చేసిన అపరాధానికి విచారించాడు. ఇష్టదైవమైన నందిని పూజించాడు. ఆవు తొక్కిన పుట్ట శిలాలింగం అయ్యేటట్లు నంది ప్రసాదించింది. గర్భాలయం ఎదుట పెద్దనంది ఉంది. దాని ఎదుట చక్కటి పుష్కరిణి. ఈ రెండిటివల్ల ఈ క్షేత్రానికి మహానంది తీర్థం అనే పేరు వచ్చింది. దేవాలయం ప్రాకారం బయట విష్ణుకుండం, బ్రహ్మకుండం అనే రెండు కుండాలు ఉన్నాయి. త్రిమూర్తిత్వానికి గుడిలో స్వామివారు అతీతులు. లింగం ఏర్పడిన వంకలు ప్రకృతి పురుష తత్వాలను తెలుపుతాయి. భైరవజోస్యుల మహానందయ్య భార్య ఈ ఆలయ నిర్మాణానికి కారకురాలు. ఇక్కడ ఉన్న కామేశ్వరీదేవి ఎదుట ఉన్న శ్రీచక్రం శంకరాచార్యుల ప్రతిష్ఠ.

**ఆలయ ప్రసిద్ధి :** ఈ ఆలయం కళ్యాణి లేదా పుష్కరణి అని పిలువబడే మంచినీటి కొలనులకు ప్రసిద్ధి చెందింది. ఆలయ నిర్మాణం ఈ ప్రాంతంలో చాళుక్య రాజుల బలమైన ఉనికిని చూపుతుంది. ఆలయ కొలనులు నిర్మాణాలు విశ్వకర్మల నైపుణ్యాన్ని తెలియజేస్తాయి. మహానంది, శివనంది, వినాయకనంది, సోమనంది, ప్రథమనంది, గరుడనంది, సూర్యనంది, కృష్ణనంది (విష్ణునంది అని కూడా అంటారు) నాగనంది, ఈ ఆలయాలను నవనందులు అంటారు. %ళి9ఠి ళి10ఠి% కార్తీక మాసంలో సోమవారం రోజున నంద్యాల చుట్టు కొలువై ఉన్న నవనందుల దర్శనం జన్మ జన్మల నుండి వెంటాడుతున్న పాప గ్రహ దోషాలన్ని పటాపంచలు అవుతాయని పెద్దల నానుడి. సూర్యోదయం నుండి సూర్యాస్తమయం లోపల ఈ క్షేత్రాలన్నింటినీ దర్శిస్తే అన్ని దోషాలు తొలగి కుటుంబంలో ఆయురారోగ్యాలతో కోరిన కోర్కెలు ఇట్టే తీరుతాయని భక్తుల ప్రధాన విశ్వాసం. 14వ శతాబ్దం నందన మహారాజుల కాలంలో నవనందుల నిర్మాణ జరిగిందని పురాణాలు చెబుతున్నాయి. వీటిని దర్శించాలంటే నంద్యాల పట్టణంలో శ్యామ్ కాల్వ గట్టున ప్రథమనందీశ్వర ఆలయం, ఆర్టీసి బస్టాండ్ దగ్గర ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో నాగనందీశ్వరుడు, ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో సోమనందీశ్వరుడు, బండిఆత్మకూరు మండలం కడమకాల్వ సమీపంలో శివనందీశ్వరుడు, ఇక్కడి నుండి సుమారు 3 కిలో మీటర్ల దూరంలో కృష్ణనంది (విష్ణునంది), నంద్యాల మహానందికి వెళ్ళే దారిలో కుడి వైపుకు తమ్మడపల్లె గ్రామ సమీపంలో సూర్యనందీశ్వర ఆలయం, మహానంది క్షేత్రంలో మహానందీశ్వరుని దర్శనం అనంతరం వినాయక నందీశ్వరుడు, అనంతరం నంది విగ్రహం సమీపంలో గరుడనందీశ్వర ఆలయాలు కొలువై ఉన్నాయి. వీటికి ప్రత్యేకంగా నంద్యాల ఆర్టీసి వారు బస్సులను ఏర్పాటు చేశారు.

**చేరుకునే**

**మార్గాలు :** నంద్యాల నుండి మహానంది సుమారు 21 కి.మీ. సమీప అంతర్జాతీయ విమానాశ్రయం హైదరాబాద్‌లో ఉంది, ఇది దాదాపు 215 కిలోమీటర్ల దూరంలో ఉంది. సమీప రైల్వే స్టేషన్ నంద్యాలలో ఉంది. నంద్యాల పట్టణం నుండి మహానంది చేరుకోవడానికి 2 మార్గాలు ఉన్నాయి. తిమ్మాపురం మీదుగా ఒక మార్గం బస్టాండ్ నుండి 17 కి.మీ దూరంలో ఉన్న అతి చిన్న మార్గం. మరొక మార్గం, గిద్దలూరు రోడ్డు మీదుగా బోయలకుంట్ల క్రాస్ వద్ద ఎడమవైపు నుండి వెళ్లే మార్గం. ఇది నంద్యాల నుండి 24 కి.మీ దూరంలో ఉంటుంది.



## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**బనగానపల్లె,మే15,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని నవాబ్ సర్కిల్ వద్ద ఉన్న నంద్యాల బస్టాఫ్ నందు గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. సుమారు 70 సంవత్సరాల వయస్సు ఉన్న మృతుడు భిక్షాటన చేస్తు బస్టాఫ్ నందు ఉండేవాడు. అయితే బుధవారం ఆ వ్యక్తి మృతి చెందాడని వివరాలు తెలియాల్సి ఉందని, మృతుడి వివరాలు తెలిసిన వారు స్థానిక పోలీసులకు తెలిజేయాలని వారు తెలిపారు.

## నేటి నుంచి ఏపీ ఎంసెట్ పరీక్షలు....

### - రెండు పరీక్షా కేంద్రాలు జాబితా నుంచి తొలగింపు
### - హాల్ టిక్కెట్లు తిరిగి కొత్తగా డౌన్‌లోడ్ చేసుకోవాలి




**నంద్యాల విద్య, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఏపీ ఎంసెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అభ్యర్థులకు సంబంధించిన హాల్‌టిక్కెట్‌లను కూడ జారీచేశారు. ఈనెల 23 వరకు ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార మ్మసీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షలు జరగనున్నాయి. వాటికి సంబంధించిన హాల్‌టిక్కెట్లు కూడ అభ్యర్థులకు విడుదల చేశారు. పలువురు అభ్యర్థులకు నంద్యాల జిల్లాలోని ఆర్‌జిఎం శాంతిరాం కళాశాలల్లో పరీక్షా కేంద్రాలు కేటాయించారు. అయితే ఈ కళాశాలల్లో ఇటీవల జరిగిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన ఈవిఎంలను ఆ రెండు కళాశాలల్లో భద్రపరిచారు. అందువల్ల ఆ రెండు కళాశాలలను పరీక్షా కేంద్రాల జాబితా నుంచి తొలగించారు. ఏవరైనా అభ్యర్థులకు ఆ పరీక్షా కేంద్రాలు వచ్చి వుంటే తిరిగి హాల్ టిక్కెట్‌లను కొత్తగా డౌన్‌లోడ్ చేసుకోవాలని అధికారులు సూచిస్తు_న్నారు. ఈనెల 16, 17న అగ్రికల్చర్ ఫార్మసీ పరీక్షలు 18 నుంచి 23 వరకు ఇంజనీరింగ్ పరీక్షలు అన్‌లైన్ విధానంలో జరగనున్నాయి. ఈసారి కూడ ఇంటర్ మార్కులకు 20 శాతం వెయిటేజ్ ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. ఉన్నత విద్యామండలి వెబ్‌సైట్ నుంచి హాల్ టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరు కావాలని అధికారులు సూచించారు. ఇందుకు సంబంధించి పరీక్షల నిర్వహణకు పోలీస్‌శాఖ, రెవిన్యూశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

## జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు,మే15,ప్రభాతవార్త :** లోకకలా ్యణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలవీరభద్రస్వామి వారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్ర స్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి ఆఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది.కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూ జను నిర్వహించబడింది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్దజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## కడుపునొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య



**హొళగుంద,మే 15,ప్రభాతవార్త :** కడుపునొప్పి తాళలేక అనసూయమ్మ అనే మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. వందవాగిలి గ్రామానికి చెందిన గొల్ల అనసూయమ్మ(30) గత ఆరు నెలల నుండి కడుపునొప్పితో భాదపడుతూ ఉంది. తన కడుపునొప్పి నయంకానందు వల్ల జీవితంపై విరక్తి చెందిన బుధవారం ఉదయం పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు,స్థానికులు చికిత్స నిమిత్తం వెంటనే ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో మృతిచెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు వున్నారు. అనసూయమ్మ తండ్రి వెంకటేష్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సూసంపన్నమైన లైఫ్ స్టైల్ పికప్ మోడల్స్

**కర్నూలు మే 15,ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా తాము మార్గ దర్శకత్వం వహిస్తున్న విభాగం లో దాని సుసంపన్నమైన లైఫ్ స్టైల్ పికప్ మోడల్స్ కు సంబంధించిన వాహనాలను ఇసుజు విడుదల చేసిందని ఆ సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టోరు కిషి మోటో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల వాహనాల శ్రేణి పికప్ లను అందించడంలో బెంచ్ మార్క్ సెట్ చేసినందుకు తమకేంతో గర్వంగా ఉందన్నారు. సరి కొత్త వీ-క్రాస్ 4లి4 టాప్ వేరియంట్లు ఎక్స టేరియర్ల పరంగా సొగసై నప్పటికీ ఇంకా క్లాస్సీ ఎలి మెంట్లను కలిగి ఉండి, ఆకర్షణీ యతను పెంచుతాయని తెలిపారు. ముదురు బూడిద రంగులో స్టైలి%శీ%గ్ అంశాలు ఫినిషింగ్ కలిగి ఉండడంతో కాలాతీత ఆకర్షణ సాధించ బడిందన్నారు. వాహన పరిధి లోని 4 నుండి 30 కి.మీ./గం.గా నిర్వహించే హిల్ డీసెంట్ కంట్రోల్, వాలు వైపు డ్రైవింగ్ చేసేటప్పుడు , ఆ సమయంలో వెనుక ఢీకొనే అవకాశాలను తగ్గించేందుకు తోడ్పడతాయన్నారు. రియల్ సీట్ ఆక్యుమెంట్ డిటెక్షన్ సెన్సార్ లు, వెనుక సీటులోని ప్రతి ముగ్గురికి 3-పాయింట్ సీటు బెల్ట్ ని ప్రామాణికంగా కలిగి ఉన్నాయి. అదనంగా డాష్ బోర్డు ఇన్స్ట్రుమెంటేషన్ క్లస్టర్ లో ఐకాన్ గా వెనుక సీటులో ఉన్న వారి కోసం సీట్ బెల్ట్ హెచ్చరిక సూచిక ఉందన్నారు. ట్రాక్షన్ కంట్రోల్ సిస్టం, ఎలక్ట్రానిక్ స్టేబిలిటీ కంట్రోల్, హిల్ డీసెంట్ కంట్రోల్, హిల్ స్టార్ట్ అసిస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని శ్రీ టోరు కిషి మోటో వెల్లడించారు. మరింత సమాచారం కోసం 1800 4199 188 టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని ఆయన సూచించారు.

# ఎన్నికల నిర్వహణలో మార్పులు అవసరం

### - ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క విధంగా రెమ్యునరేషన్ తగదు




**నంద్యాల విద్య, మే 15, ప్రభాతవార్త:** జిల్లాలో ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగింది. పాల్గొన్న సిబ్బందికి జిల్లాలో ఒక్కొక్క విధంగా రెమ్యునరేషన్ చెల్లించడం అధికారుల నిర్లక్ష్యానికి ప్రతికగా నిలుస్తుందని ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి ఈపూరి వెంకట గోపాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఎస్టీయు భవన్‌లో జిల్లా అధ్యక్షులు మౌలాలి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే వేర్వేరు నియోజకవర్గాల్లో ఉద్యోగులకు ఇచ్చే అమౌంట్‌లో తేడాలు ఎందుకు ఉన్నాయి అని అధికారులను ప్రశ్నించారు. బనగానపల్లెలో పిఓ, ఏపిఓలకు రూ.1750లు, ఓపిఓలకు రూ.750లు ఇచ్చారు. అదే కర్నూలు జిల్లాలో పిఓ, ఏపిఓలకు రూ.2150లు, ఓపిఓలకు రూ.1050లు ఇచ్చారు. నెల్లూరు జిల్లాలో పిఓ, ఏపిఓలకు రూ.2500లు, తెలంగాణలో రూ.3000లు రెమ్యునరేషన్ ఇచ్చా ్చరు. ఇంత వ్యత్యాసం ఎందుకు వస్తుందని దీనిమీద అడిట్ లేకపోవడమేనా కారణమని ప్రశ్నించారు. ఎన్నికల్లో పాల్గొని సిబ్బందికి రాష్ట్రమంతా ఒకే విధమైన పాలసీని తీసుకురావాల్సిన ఎన్నికల కమిషన్ ఇచ్చిన అదేశాలను జిల్లా అధికారులు పాటించకపోవడంలో వారి నిర్లక్ష్యానికి ప్రతీకగా కనబడుతుందన్నారు. రెండు రోజులు ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందికి కంటిమీద కునుకులేకుండా ఎంతో శ్రమ పడి ఎన్నికలను పూర్తిచేసి అన్నింటికి సీల్ వేసి రిసీవింగ్ సెంటర్లకు వచ్చేసరికి ట్రాఫిక్ సమస్యతో గంటల తరబడి వెయిట్ చేయడమే కాకుండా రిసివింగ్ సెంటర్లకు చేరుకున్న తరువాత ఎన్నికల సిబ్బందికి చుక్కలు చూపిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సిబ్బందికి ఇంత కష్టతరమైన బాధ్యతను అప్పగించి రెమ్యునరేషన్ విషయంలో న్యాయం చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి ప్రతీక అన్నారు. రోజు రోజుకు టెక్నాలజీ అభివృద్ధి చెందుతుంటే ఫెషియల్ అటెండెన్స్ విషయంలో ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టడం సరికాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో రామిరెడ్డి, మనోహార్‌రెడ్డి, మదుసూదన్, సోమయ్య, శ్రీనివాసులు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ముగిసాయి... ఊపిరి పీల్చుకున్న పోలీసు సార్‌లు..

: శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గలలో ప్రశాంతంగా జరిగిన ఓటింగ్

శాంతి భద్రతాలపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించిన డిఎస్పీ శ్రీనివాసరావు

: ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మినారాయణ, రూరల్ సిఐ నాగభూషణ్‌ల ఆధ్వర్యంలో భద్రత బలగాలు

: ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా విజయవంతంగా ఎన్నికలు

: ఎన్నికల్లో పోలీసులు చేసిన సేవలకు సెల్యూట్ చేసిన ఓటర్లు





**ఆత్మకూరు మే15,ప్రభాతవార్త:** శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలో సార్వత్రిక ఎన్నికలు విజయవంతంగా కొనసాగాయి. శాంతి భద్రతాలపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించిన ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ అధికారి శ్రీనివాసరావుకు, అర్బన్ సిఐ లక్ష్మినారాయణ, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగభూషన్‌లకు ఓటర్లు ఎన్నికల్లో పోలీసులు చేసిన సేవలకు సెల్యూట్ చేశారు. గత నెల రోజుల నుంచి




ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన్నప్పటికి అక్రమ మద్యం, నాటుసారా ఇతర అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా వర్గాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించారు. శ్రీశైలం నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి ప్రశాంతమైన వాతవరణంలో ఓటు హాక్కును వినియోగించుకునే విదంగా ఓటర్లకు అన్ని విదాలుగా పోలీసులు వారి సేవలను వినియోగించారు. గ్రామీణ ప్రాంతాలలో వివాదస్పదంగా ఉన్న పోలింగ్ బూత్‌ల వద్ద అత్యధిక పోలీసు బలగాలను ఏర్పాటు చేసి ఘర్షణలకు తావులేకుండా పర్యవేక్షణ కొనసాగించారు. ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు విజయవంతంగా ఎన్నికలు ముగించడంతో రెండు నియోజకవర్గల ప్రజలు ప్రత్యేకాభినందనలు పోలీసుశాఖకు తెలిపారు.

# జూన్ 4న వైసిపి ప్రభంజనం సృష్టిస్తుంది..

### :- ఆలూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి




**ఆలూరు,మే 15,ప్రభాతవార్త :** ఈ నెల 13న రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైసిపి అభ్యర్థులు విజయఢంక మోగించి వైసిపి ప్రభంజనం సృష్టిస్తుందని ఆలూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక వైసిపి కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విరుపాక్షి మాట్లాడుతూ సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించినందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా,ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపిస్తున్నందుకు వైసిపి కార్యకర్తలు,నాయకులు,ప్రజలు,అధికారులకు,మీడియా మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఎన్నికల్లో ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేసిన పోలీస్ అధికారులు అలాగే ఓటు వేసి సహకరించిన ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు. జూన్ 4న వైసిపి పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. రాష్ట్రమంతా జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి తిరిగి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందచేసి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని ఓటరు దేవుళ్లు కరుణించి ఓటు వేసినందుకు పైగా భగవంతుడు కరుణించి వర్షం రూపంలో ఆశీర్వదించినందుకు నియోజకవర్గ ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. మీ అందరి సహకారంతో ఆలూరు నియోజకవర్గ సేవకుడిగా మీకోసం పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కురువ శశికళ,చిప్పగిరి మండల కన్వీనర్ మారయ్య,6మండలాల కన్వీనర్లు,జడ్‌పిటిసిలు,ఎంపిపిలు,సొసైటీ ఛైర్మన్లు,జెసిఎస్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు,మే15,ప్రభాతవార్త** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కాగా సా క్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ,ఫలుఫలోదాకాలతోనూ,హరిద్రోదకం,శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్ఫర్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.